
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5 జనగామ

మంగళవారం 3 సెప్టెంబరు 2024

జిల్లాల వారీగా సగటు వర్షపాతం..

జిల్లా	ఆదివారం	సోమవారం
మహబూబాబాద్	29.67 సెం.మీ	39.40మి.మీ
వరంగల్	15.10 సెం.మీ	53.05మి.మీ
ములుగు	11.30 సెం.మీ	42.20మి.మీ
హనుమకొండ	6.95 సెం.మీ	37.10మి.మీ
జనగామ	5.70 సెం.మీ	0.80మి.మీ
భూపాలపల్లి	2.70 సెం.మీ	28.20మి.మీ





మహబూబాబాద్ మున్నేరు వాగు వద్ద దెబ్బ తిన్న రోడ్డు



ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఇందిరానగర్‌లో పొలాల్లో ఇసుకమేటలు



భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో నీట మునిగిన పత్తి చేను

జనగామ మండలం గానుగుపహాడ్ శివారులోని కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్





కేసముద్రంలో ధ్వంసమైన వెంకటగిరి రోడ్డు



నెక్కొండ మండలంలో దెబ్బతిన్న పత్తిపంట

వాన బీభత్సం.. తీరని నష్టం

- భారీ వర్షంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అతలాకుతలం
- వరదకు దెబ్బతిన్న పంటలు, రోడ్లు
- పొలాల్లో ఇసుక మేటలతో రైతుల కన్నీళ్లు

(ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్)

భారీ వర్షాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీభత్సం సృష్టించడంతో తీరని నష్టం మిలిగింది. అనేక చోట్ల వాగులు, వంకలు చెరువులు ఉప్పొంగడంతో పాటు వరద తీవ్రతకు పలుచోట్ల పంటలు నీట మునిగాయి. పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. అనేక చోట్ల వాగులపై వంతెనలు, అంతర్గత, ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. చెరువు కట్టలు తెగిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు భారీ నష్టమే వాటిల్లింది.

మహబూబాబాద్ జిల్లాలో సుమారు 27,639 ఎకరాల్లో పంటలు నీటిపాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో 1,590చెరువులు ఉండగా అందులో 53చెరువుల కట్టలు తెగిపోయాయి. పాలేరు, ఆకేరువాగులపై మూడు చెక్‌డ్యాంలు కొట్టుకుపోగా, వరద ఉధృతి తగ్గితే మరికొన్ని బయటపడే అవకాశం ఉంది. అలాగే జిల్లా వ్యాప్తంగా 15ప్రాంతాల్లో అర్అండ్‌బీకి చెందిన అనేక రోడ్లు కోతకు గురయ్యాయి. సుమారు 28వేల ఎకరాలు నీటమునిగినట్టు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక నిర్ధారణ కొచ్చినట్టు తెలుస్తోంది. మహబూబాబాద్ పట్టణంలో వర్షబీభత్సంతో దెబ్బతిన్న రోడ్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో అలివేలు, మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నేరు వాగు వద్ద విరిగిన విద్యుత్ స్తంభాలను టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. జిల్లాలో 400 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని, కొన్నిచోట్లఫీడర్ చానళ్లు దెబ్బతిన్నాయని, 11 సబ్ స్టేషన్‌లలోకి నీళ్లు వచ్చాయని, పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఆయన వెల్లడించారు. మహబూబాబాద్ మండలం రాళ్లవాగులో ఆదివారం రాత్రి డీసీఎం వ్యాను కొట్టుకుపోయిన ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందిన నాగభూషణం అచూకీ ఇంత వరకు లభించలేదు. తొర్రూరు మండలం వెంకటపురం వాగులో గల్లంతైన వ్యక్తి చిన్న సోమయ్య మృతదేహాన్ని సోమవారం పోలీసులు వెలికితీశారు.

రెండురోజుల పాటు కుండపోత వాన తీవ్ర నష్టాన్ని మిగల్చగా.. సోమవారం మోస్తరు జల్లులు మాత్రమే పడ్డాయి. దీంతో ములుగు జిల్లా తేరుకుంటోంది. వరదల భయంతో బిక్కుబిక్కుమన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వాగుల ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతున్నా వందలాది మంది పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. తాడ్వాయి మండలం మొండెలతోగు, జలగలంచ వద్ద జాతీయ రహదారి వరదలకు ధ్వంసం కావడంతో శనివారం సాయంత్రం

మిగతా 7వ పేజీలో..



హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్డు


నేడు మహబూబాబాద్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి

మరిపెడ, నెల్లికుదురు మండలాల్లో సందర్శనకు ఏర్పాట్లు

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో అతలాకుతలమైన మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తిరుగు ప్రయాణంలో మహబూ బాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న జిల్లా అధికార యంత్రాంగానికి మరిపెడ, నెల్లికుదురు మండలాల్లోని వరద బీభత్స ప్రాంతాల్లో సీఎం సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. భారీ వర్షంతో మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం హైలెవల్ వంతెనకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు కొట్టుకుపోవడంతో ఈ దారిలో రాకపోకలు స్తంభించాయి. మరోపక్క నెల్లికుదురు మండలం రావిరాలలో చెరువు తెగడంతో తీవ్రంగా పంటల నష్టం వాటిల్లింది. ఈ రెండు గ్రామాల్లో సీఎం పర్యటించనున్నారు.

నీటమునిగిన పంటలు.. కొట్టుకుపోయిన బ్రిడ్జి

జిల్లాలో భారీ వర్షంతో అపార నష్టం వాటిల్లింది. అధికారుల ప్రాథమిక నివేదిక మేరకు దాదాపు 28వేల ఎకరాలు నీట మునిగాయి. 15 ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. మహబూబాబాద్ నుంచి కురవి మీదుగా ఖమ్మం వెళ్లే రోడ్డులోని ముల్కలపల్లి హైలెవల్ వంతెన 8 పిల్లర్ల మీద స్లాబ్ కొట్టుకుపోయింది. మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, ఉగ్గంపల్లి హైలెవల్ వంతెనలకు ఇరువైపులా అప్రోచ్‌రోడ్లు కొట్టుకుపోవడంతో మరిపెడ, సూర్యాపేట, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి మహబూ బాబాద్‌కు రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం వర్ష బీభత్స ప్రాంతాలను అధికారులతో కలిసి సందర్శించి పరిస్థితిని రేవంత్‌రెడ్డికి వివరించిన క్రమంలో సీఎం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించాలని నిర్ణయించుకున్నారని సమాచారం.





ఇంటికన్నె సమీపంలో రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు చేస్తున్న యంత్రాలు

యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ మరమ్మతులు

- ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ వేలాడుతున్న ప్రాంతంలో 8 ప్రొక్లెయినర్లతో వేగంగా పనులు
- పరిశీలించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

అధైర్యం వద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

- అధికారులు సేవా దృక్పథంలో పనిచేయాలి
- ముందస్తు ప్రణాళికతో తగ్గిన నష్టం
- ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి
- ముంపు ప్రాంతాల పర్యటనలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

వివరాలు : 7లో..



కేసముద్రంలో ముంపు బాధితులను ఓదార్చుతున్న మంత్రి సీతక్క

278 ఎకరాల్లో నష్టం

- వర్షాలతో జిల్లాలో పలుచోట్ల దెబ్బతిన్న పంటలు
- 12 ఇళ్లు, 6 చోట్ల పాక్షికంగా ధ్వంసమైన రోడ్లు



గానుగుపహాడ్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదివారం కురిసిన వర్షంతో స్వల్ప నష్టం వాటిల్లింది. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు మండలాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. వర్షపు నీరు కారణంగా పలు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు చోట్ల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సోమవారం పర్యటించారు. ఆయా మండలాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టం అంచనాను పరిశీలించారు. రోడ్లు ధ్వంసమైన చోట్ల తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా అధికారులు పునరుద్ధరించారు.

దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు

వర్షం కారణంగా జిల్లాలో 12 చోట్ల ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. నర్మెట్ట మండలంలో రెండు, తరిగొప్పులలో రెండు, జఫర్‌ఘడ్ మండలంలో రెండు, స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో ఒకటి, చిల్పూరులో రెండు, పాలకుర్తి మండలంలో మూడు ఇళ్లు వర్షానికి పాక్షికంగా దెబ్బతిన్నాయి. కాగా.. జిల్లాలోని వివిధ మండలాల్లో 6 చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. వర్షపు నీరు కారణంగా కొన్ని చోట్ల తాత్కాలిక డైవర్షన్ రోడ్లు దెబ్బతినగా, కొన్ని చోట్ల బీటీ రోడ్లు దెబ్బతిన్నాయి. విద్యుత్ శాఖకు రూ. 2 లక్షల నష్టం వాటిల్లింది. చెట్లు విరిగి పడడంతో జిల్లావ్యాప్తంగా 22 స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల పిడుగు లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాట్లను విద్యుత్ శాఖ అధికారులు చేపట్టారు.



నర్మెటలో వర్షానికి కూలిన ప్రజ్ఞాపురం బక్క మల్లయ్య ఇల్లు

ధ్వంసమైన పంటలు

జిల్లాలో ఆదివారం కురిసిన వర్షం కారణంగా 278 ఎకరాల్లో పంటలకు నష్టం కలిగింది. జిల్లాలోని కొడకండ్ల, జఫర్‌ఘడ్ మండలాల్లో 96 మంది రైతులకు చెందిన 278 ఎకరాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయి. వరద నీరు కారణంగా కొన్ని చోట్ల పంటలు కొట్టుకు పోగా, కొన్ని చోట్ల లోతట్టు ప్రాంతాల్లో సాగు చేసిన పంటలు నీట మునిగాయి. జఫర్‌ఘడ్ మండలంలో 8 ఎకరాల్లో వరి, కొడకండ్ల మండలంలో 150 ఎకరా ల్లో వరి, 120 ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లింది.

చెరువులకు జలకళ

జిల్లాలో ఆదివారం కురిసిన వర్షాలతో రిజర్వాయర్లు, చెరువులకు జలకళ సంతరించుకుంది. జిల్లా అంతటా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడడంతో చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతోంది. పై నుంచి వస్తున్న నీటితో చెరువులు నిండుతున్నాయి. ఇప్పటికే కొన్ని చెరువులు నిండి మత్తళ్లు దుంకుతుండగా చాలా వరకు చెరువుల్లో నీరు మత్తడి వరకు చేరుకుంది. జిల్లావ్యాప్తంగా 769 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలో 68 చెరువులు 25-50 శాతం, 136 చెరువులు 50-75 శాతం, 338 చెరువులు 75-100శాతం వరకు నిండాయి. జిల్లావ్యాప్తంగా 227 చెరువులు పూర్తిగా నిండి మత్తళ్లు దుంకుతున్నాయి.

జిల్లాలోని రిజర్వాయర్ల పూర్తి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటి నిల్వ వివరాలు(మిలియన్ క్యుబిక్ అడుగుల్లో..)

రిజర్వాయర్	పూర్తి సామర్థ్యం	ప్రస్తుత నీటి నిల్వ
గండిరామారం	400	361.74
చీటకోడూరు	300.25	155.65
బొమ్మకూరు	198	129.60
అశ్వరావుపల్లి	740	505
నవాబుపేట	550.51	130.50
ఆర్ఎస్ ఘన్‌పూర్	1570	1005

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభుత్వ ఆస్పత్రిలో విధులకు డుమ్మాకొట్టిన వైద్యుడి సస్పెన్షన్



పాలకుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భోజనం చేస్తున్న కలెక్టర్

పాలకుర్తి, సెప్టెంబరు 2 : విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని, వర్షాలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీకి ఒకే రికార్డు ఉండడం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఓ వైద్యుడు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత జూన్ నెలలో పాలకుర్తికి బదిలీపై వచ్చి బాధ్యత లు చేపట్టిన డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు రెండు నెలల కాలం పూర్తయినా విధులకు హాజరు కాలేదు. విధుల్లో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, సిబ్బంది కూడా పలు సూచనలు చేశారు. విధుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో సిబ్బంది ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరైతే కఠిన చర్యలుంటాయని స్పష్టం చేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ పాఠశాలను సౌకర్యాలపై ఆరా తీశారు. గుడ్డు ఇస్తున్నారా అని విద్యార్థులను అడుగగా రెండు రోజుల నుంచి గడ్డు ఇవ్వలేరని కలెక్టర్‌కు దృష్టికి తీసుకురాగా పాఠశాల అకౌంటెంట్‌ను వివరాలడిగి తెలుసుకున్నారు. కూరగాయలు బాగాలేవని కాంట్రాక్టర్ ఎవరని తాజా ఇవ్వకుంటే కాంట్రాక్ట్‌ను తొలగిస్తానని అన్నారు. అదే విధంగా తెలంగాణ సంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట శాలను పరిశీలించారు. కూరగాయలు తాజాగా లేవని గ్రహించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామనని అన్నారు. సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటలు ఇంకా బాగా వంట చేయాలని వంట మనుషులను

మిగతా 8వ పేజీలో...

21 కిలోల గంజాయి పట్టివేత

ఒకరిపై కేసు

రఘునాథపల్లి, సెప్టెంబరు 2: రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గంజా యి తరలిస్తున్న వ్యక్తి నుంచి 21.13 కిలోల ఎండు గంజాయిని రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం పట్టుకున్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం బైలువలస ఆర్మా గ్రామానికి చెందిన పల్లెబోయిన శుభాకర్‌కు, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కాడ దనుర్దాయ్, అల్లూరిసీతారామరాజు జిల్లా అరకుకు చెందిన జన్ని నగేష్ వైజాగ్‌లో అప్పగించిన గంజాయిని సికింద్రాబాద్ తిలక్‌నగర్‌కు చెందిన సావిత్రిబాయికి అప్పగించేటట్లు రూ.45 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందం ప్రకారం వైజాగ్ నుంచి 21.13 కిలోల గంజాయిని తీసుకొని ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబా ద్‌కు బయలుదేరాడు. వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఎక్కిన పోలీసులు రైలులో తనిఖీలు నిర్వహిస్తుండగా, శుభాకర్ కాజీపేట రైల్వే స్టేషన్‌లో దిగి తప్పించుకున్నాడు. కాజీపేట నుంచి ఒక ప్రైవేటు వాహనంలో రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్ వెళ్లేందుకు రైలు లేదని తెలుసుకున్న శుభాకర్ గంజాయి ఉన్న సంచులతో బస్సులో సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్‌కు వెళ్తున్న క్రమంలో పక్కా సమాచారం మేరకు రఘునా థపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శుభాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న 21.13 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. గంజాయి తరలిస్తున్న శుభాకర్‌పై కేసు నమోదు చేశామని, మిగతా ముగ్గురు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గంజాయి అమ్మినా.. కొన్నా కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు పట్టుకున్న గంజాయితో సీఐ శ్రీనివాసరెడ్డి



శ్రీవారిని దర్శించుకున్న మార్నేని దంపతులు

హనుమకొండ సిటీ, సెప్టెంబరు 2: తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్, అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వారు స్వామివారిని దర్శించుకున్నారు.







విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 : చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొం దించాలని సెన్సార్ బోర్డు మెంబర్ ఆకుల నాగేశ్వర్ అన్నారు. సోమవారం బాలసము ద్రంలోని సామాజగన్మోహన్ ఆ కార్యక్రమాన్ని చేపడుతున్న భారత్ వికాస్ పరిషత్ ఆధ్వ ర్యంలో దేశభక్తి బృందగీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్‌రావు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొం దించే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న భారత్ వికాస్ పరిషత్‌ను అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆహూతుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్‌కుమార్, సెక్రెటరీ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8న టీపీయూఎస్ గురుపూజోత్సవం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ఆధ్వర్యం లో ఈ నెల 8న గురుపూజోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రెండు జిల్లాల ప్రతినిధులు సతీష్, శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని సామాజగన్మోహన్ స్మారక భవనంలో ఆదివారం ఉద యం 10 గంటలకు టీపీయూఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు.

తప్పిపోయిన వృద్ధురాలు

● చేరదీసిన పోలీసులు ● కుటుంబ సభ్యులకు అప్పగింత



వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

మడికొండ, సెప్టెంబరు 2: ఇంటి నుంచి బయటకు వచ్చి అడ్రస్ మర్చిపోయిన వృద్ధురాలిని గుర్తించిన పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మడికొండకు చెందిన తలగాని సరోజ అనే వృద్ధురాలు సోమవారం ఇంటి నుంచి బయటికి వచ్చింది. వృద్ధురాలు కావడంతో వయసు రీత్యా అడ్రస్ మర్చిపోయి తిరిగి ఇంటికి వెళ్లలేక అక్కడక్కడ తిరుగుతూ ఉంది. ఈ విషయం తెలిసిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన స్థానిక ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ బాధితురాలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వచ్చి వివరాలు తెలుసుకుని ఆమె కుమారుడు సంతోష్‌కు అప్పగించారు. ఈసందర్భంగా బాధిత వృద్ధురాలి కుమారుడు సంతోష్ ఇన్‌స్పెక్టర్ కిషన్, ఎస్సైలు రాజబాబు, దివ్య, హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, పోలీసులను అభినందించారు.



6న జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2: జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి కల్పనాధికారి సీహెచ్. ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ హైదరాబాద్‌లో వర్చువల్ కేర్, ఎస్ బ్యాంక్ హైదరాబాద్‌లో సీనియర్ ఆఫీసర్, ముత్తూట్ ఫైనాన్స్ హైదరాబాద్, వరంగల్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల ఉద్యోగాలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 22 నుంచి 35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు శుక్రవారం ఉదయం 11 గంటలకు ములుగురోడ్‌లోని ప్రభుత్వ ఐటీఐలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

ముగిసిన జిల్లా స్థాయి చెస్ టోర్నీ



రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులతో నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 2 : తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చెస్ పోటీలు ముగిశాయి. అండర్-11 బాలబాలికల విభాగంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ పోటీలల్లో 70 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన నలుగురు బాలురు, నలుగురు బాలికలను ఈనెల చివరి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న అండర్-11 చెస్ పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్స్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాస్ వైశాలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

-రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు:

- బాలుర విభాగంలో డీ అభినవ్‌సాయి, ఆయుష్, అద్విక్, జితేశ్
- బాలికల విభాగంలో జాన్సీ, వైష్ణవి, అస్మిత, అక్షయ






జనగామ జిల్లా చిలుపూరు మండలం పల్లగుట్టలో కోతకు గురైన రోడ్డు


భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో వరద నీటిలో మునిగిన వరి పొలాలు


వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారులో ఆకేరువాగు ఉప్పొంగడంతో కోతకు గురవుతున్న ప్రాంతం

వాన బీభత్సం.. తీరని నష్టం

5వ పేజీ తరువాయి

నుంచి సోమవారం ఉదయం వరకు ఈ దారిని పోలీసులు మూసివేశారు. చిన్నచిన్న వాహనాలనే అనుమతించారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేసిన తర్వాత మధ్యాహ్నం నుంచి ఆర్టీసీ బస్సుల రాకపోకలు కొనసాగాయి. జంపన్నవాగు, దయ్యాలవాగులో వరద ఉధృతి తగ్గుముఖం పడుతోంది. ఆదివారం తాడ్వాయి, ఏటూరు నాగారం, గోవిందరావుపేట మండలాల్లో 6కేంద్రాలను ఏర్పాటుచేసి 489 మందిని తరలించారు. సోమవారం మూడు పునరావాస కేంద్రాలను తెరిచి 293 మందికి ఆశ్రయం కల్పించారు. తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ పిడుగుపాటుకు ఒకరు, కాల్వపల్లిలో వరద నీటిలో మునిగి మరో యువకుడు మరణించగా.. శనివారం సాయంత్రం ఇదే మండలం బందాల వద్ద 17మేకలు వరదలో కొట్టుకుపోయాయి. ఇదే మండలంలో వరద ఉధృతికి 16 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాల ప్రకారం.. 18 ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా ఓ ఇల్లు పూర్తిగా నేలమట్టమైంది. నాలుగు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. పంట నష్టంపై వ్యవసాయాధికారులు సర్వే చేస్తున్నారు. వాగుల తీరంలో వరి చేలలో ఇసుక మేటలు వేయగా ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు మండలాల్లో మిరపనారు దెబ్బతింది. మేడారం వద్ద జంపన్న వాగు ఉధృతి ఆదివారం కంటే సోమవారం కాస్త తగ్గింది.

- హనుమకొండ జిల్లాలో సుమారు రూ.20 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాత ఈ నష్టం ఇంకా ఎక్కువగా ఉండవచ్చునని చెబుతున్నారు. సోమవారం హనుమకొండ జిల్లాలో 6.95 సెమీ వర్షపాతం నమోదైంది. కానీ శనివారం రాత్రి ఆదివారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా పడిన వర్షంతో రోడ్లు ఎక్కువగా దెబ్బతిన్నాయి. చాలా చోట్ల రోడ్లపై గుంతలు పడ్డాయి. కొన్ని చోట్ల కోతకు గురయ్యాయి. దీంతో రోడ్లు భవనాల శాఖ అధికారులు ఉదయం జిల్లాలో పర్యటించి రోడ్లను పరిశీలించి సు9మారు రూ.10 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అంచనా వేశారు. ఇక జిల్లాలో చిన్నవి పెద్దవి సుమారు 1000 చెరువులు ఉండగా అవన్నీ నిండుకుండలను తలపిస్తున్నాయి. పలు చెరువులకు గండ్లు పడగా.. కొన్నిటికి కట్టలు దెబ్బతిన్నాయి. నీటిపారుదల శాఖ అధికారులు వీటికి తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం చెరువులకు సుమారు రూ. 5 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. ఇక పంథిని, అయినవోలు మండలాల్లో 18విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. ఒక చోట ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయింది. మరికొన్ని చోట్ల లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. అనేక చోట్ల పొలాల్లోకి నీరు చేరింది. దీంతో వరి, పత్తి, మొక్క జొన్న పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.


మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం వద్ద పెద్ద చెరువుకు గండిపడడంతో తెగిపోయిన బీటీరోడ్డు

- వరంగల్ జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, మొత్తం 3,806మంది రైతులు సాగు చేస్తున్న 6,533 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నెక్కొండ మండలంలోని 8 గ్రామాల్లో 2,465మంది రైతుల సాగు చేస్తున్న 1,950 ఎకరాలలో వరి, 2,250 ఎకరాల్లో పత్తి, 410 ఎకరాల్లో మొక్కజొన్న కలిపి 4,610 ఎకరాల్లో పంట నీటమునిగిందని అధికారులు పేర్కొంటున్నారు. చెన్నరావుపేట మండలంలోని 13 గ్రామాలకు చెందిన 1,341 మంది రైతులు సాగు చేస్తున్న 1,008 ఎకరాల వరి, 735 ఎకరాల పత్తి, 180 ఎకరాల మొక్కజొన్న కలిపి 1,923 ఎకరాలలో పంట నీటమునిగిందని అంచనా వేశారు. పలుచోట్ల ముంపు బాధితులను ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్ నగరంలో జలమయమైన కాలనీల బాధితులకు పునరావాస కేంద్రాల్లో రెండు రోజుల నుంచి వారికి అన్నపానియాలు అందిస్తున్నారు. ఆదివారం జలమయమైన పలు రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు తగ్గముఖం పట్టింది. వరంగల్ మండలం పరిధిలో ముంపు కాలనీవాసులను ఆదివారం పునరావాస కేంద్రాలకు తరలించారు. వరంగల్‌లోని మర్వాడీ భవన్‌లో 150 మంది, శుభం గార్డెన్ 50మంది, కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 220 మందికి పునరావాసం కల్పించారు. 19వ డివిజన్ గాంధీనగర్‌లో ఇళ్లలోకి నీరు చేరడంతో మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావు చొరవతీసుకుని రెండు రోజుల నుంచి బాధితులకు ఆహారం అందిస్తున్నారు.
- జనగామ జిల్లాలో ఆదివారం కురిసిన వర్షంతో స్వల్ప నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో సుమారు 278 ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. వర్షపు నీరు కారణంగా పలు చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సోమవారం పర్యటించారు. ఆయా మండలాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టం అంచనాను పరిశీలించారు. రోడ్లు ధ్వంసమైన చోట్ల తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా అధికారులు పునరుద్ధరించారు. జిల్లాలో 12 చోట్ల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వివిధ మండలాల్లో 6చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. చెట్లు విరిగిపడడంతో జిల్లావ్యాప్తంగా 22 స్తంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయి.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం తేలికపాటి వర్షం పడగా 28.2 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైంది. పలు మండలాల్లో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గంగారం అలుగువాగు, పోతులవాయి బొర్రవాగు, ఒడిపిలవంచ ఎర్ర వాగు, మల్లారం అలుగు వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన ఉన్న కడెం, శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి లక్షలాది క్యూసెక్కుల వరదనీటిని కిందకి వదిలేస్తుండటంతో దామెరకుంట వద్ద గోదావరి, మానేరు నదులు ఉప్పొంగుతున్నాయి. గోపాల్‌పూర్ వాగు ఉప్పొంగి పరీవాహక ప్రాంతంలోని వరి పొలాలు, పత్తి చేలన్నీ మునిగిపోయాయి. దీంతో పాటు పలు మండలాల్లోని వరి, పత్తి చేలల్లోకి భారీగా వరద నీరు చేరడంతో పంటలకు నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

మల్హర్ మండలంలోని తాడిచర్ల ఓసీపీలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రెండు రోజుల్లో 12 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.50 లక్షల ఓబీ వెలికితీత పనులు జరగాల్సి ఉండగా ఇవి స్తంభించిపోయాయి. ఓసీపీలోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నారు. అలాగే భూపాలపల్లి సింగరేణి ఏరియాలో భారీ వర్షాలకు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-2,3లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది రహదారులు బురదమయం కావడంతో యంత్రాలు కదలలేని పరిస్థితి నెలకొంది. క్వారీలలో వర్షపు నీరు నిలవడంతో బొగ్గు వెలికి తీయడం సాధ్యపడలేదు. మూడు రోజులలో వర్ష ప్రభావంతో ఓసీ-2,3 ప్రాజెక్ట్ నుంచి సుమారు 17వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగిందని అధికారులు తెలిపారు. దీంతో సింగరేణికి సుమారు రూ. 60 కోట్లు నష్టం వచ్చిందని వివరించారు.


ఇంటికన్నె సమీపంలో ముమ్మరంగా జరుగుతున్న రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు

యుద్ధ ప్రాతిపదికన ట్రాక్ మరమ్మతులు

▸ ఇంటికన్నె వద్ద 8 పొక్లెయినర్లతో వేగంగా పనులు ▸ పరిశీలించిన రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

కేసముద్రం, సెప్టెంబరు 2 : సికింద్రాబాద్-విజయవాడ సెక్షన్‌లోని కేసముద్రం-ఇంటికన్నె రైల్వేస్టేషన్ల మధ్య వరద ప్రవాహానికి ట్రాక్ కొట్టుకుపోయిన ప్రాంతంలో మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంటికన్నె సమీపంలో 418 కిలోమీటరు వద్ద పెద్దమోరీ వరద ఉధృతికి 30 మీటర్ల పొడవున రైల్వే ట్రాక్ ధ్వంసమై పట్టాలు గాలిలో వేలాడుతున్నాయి. ఇదే ప్రాంతంలో అక్కడక్కడ పట్టాల కింద కంకర, మట్టి వరద నీరు కొట్టుకుపోయింది. ఫలితంగా శనివారం రాత్రి నుంచి సికింద్రాబాద్-విజయవాడ సెక్షన్ల మధ్య రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో రైల్వే డివిజన్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం నుంచే మరమ్మతు పనులను చేపట్టారు. సోమవారం ఉదయం నాటికి వరద తగ్గుముఖం పట్టడంతో 8 ప్రొక్లెయినర్లతో రైలు కట్టను పునరుద్ధరిస్తున్నారు. ఈ పనులు పగలు, రాత్రి నిరంతరాయంగా కొనసాగేలా రైల్వే శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం మరమ్మతు పనులను పరిశీలించారు. మంగళవారం వరకు రైల్వే ట్రాక్ పునరుద్ధరించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా కేసముద్రంలో నిలిచిపోయిన సంగమిత్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లకు చెందిన ప్రయాణికులు సుమారు 6వేల మందిని 76ఆర్టీసీ బస్సుల్లో ఆదివారం అర్ధరాత్రి కల్లా వరంగల్‌కు తరలించారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌లో రాత్రి వేళలో ప్రయాణికులకు, రైల్వే సిబ్బందికి స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్వింటా అన్నం వండించి భోజనం అందించారు.

నెక్కొండ స్టేషన్‌ను సందర్శించిన రైల్వే జీఎం

నెక్కొండ : దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. భారీ వర్షాలకు నెక్కొండ-కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య దెబ్బతిన్న రైల్వే ట్రాక్ మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైలులో నెక్కొండకు వచ్చిన జీఎం తొలుత నెక్కొండ రైల్వే స్టేషన్‌లో పరిసరాలను పరిశీలించారు. అనంతరం నెక్కొండ నుంచి టవర్ కారులో ట్రాక్ మరమ్మతు జరుగుతున్న కేసముద్రం వెళ్లారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జీఎం వెంట డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నారు.


ఇంటికన్నె వద్ద ట్రాక్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

మరమ్మతు చేస్తుండగా ఉద్యోగికి గాయాలు..

నెక్కొండ- కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య దెబ్బతిన్న రైల్వేట్రాక్ మరమ్మతు పనులు చేస్తున్న క్రమంలో సోమవారం నెక్కొండకు చెందిన ఓహెచ్‌ఈ ఉద్యోగి ఆర్.సురేష్ తీవ్ర గాయాలైనట్టు రైల్వే అధికారులు తెలిపారు. మైలురాయి నెంబరు 418 వద్ద విద్యుత్ లైన్ల మరమ్మతు చేస్తుండగా ఎలక్ట్రికల్ స్ప్రింగ్ కట్‌అయి సురేష్‌కు తగలడంతో గాయాలయ్యాయన్నారు. దీంతో అక్కడే ఉన్న డోర్నకల్ రైల్వే డాక్టర్ ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం కాజీపేట రైల్వే ఆస్పత్రికి తరలించారు.

మత్తడి పోస్తున్న పాకాల


మత్తడి పోస్తున్న పాకాల చెరువు

ఖానాపురం, సెప్టెంబరు 2 : పాకాల సరస్సు చెరువు మత్తడి పోస్తోంది. వర్షాలతో గరిష్ఠ నీటిమట్టాన్ని చేరుకుంది. 30.3 అడుగుల పూర్తి సామర్థ్యం కాగా రెండు రోజులుగా రెండున్నర అడుగుల మేర అలుగు పోస్తోంది. దీంతో అశోక్‌నగర్ శివారులోని లో లెవల్ కాజ్‌వేపై నుంచి పాకాల వాగు ప్రవహించడంతో నర్సంపేట నుంచి పాకాల మీదుగా కొత్తగూడకు రాకపోకలు సోమవారం కూడా నిలిచిపోయాయి.

అధైర్యం వద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

▸ అధికారులు సేవా దృక్పథంలో పనిచేయాలి
▸ ముందస్తు ప్రణాళికతో తగ్గిన నష్టం
▸ ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి
▸ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరద ముంపు ప్రాంతాలను సోమవారం ఆమె పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. జిల్లా కేంద్రంతో పాటు నెల్లికుదురు మండలం రావిరాల, మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, కేసముద్రం, బయ్యారం మండలాల్లో పర్యటించి దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలను పరిశీలించారు. ఆయా మండలాల్లో ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావం, సేవా దృక్పథంలో పనిచేయాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా తగ్గిందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు ప్రమాదకర స్థాయిలో ఉండడంతో అటువైపు ప్రజలు వెళ్లకుండా చూడాలని పోలీసులకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఫైమెన్ కమిటీ వేసి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. వర్షాలతో కూలిన ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నిరంతరాయంగా ప్రజలకు వర్ష సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

తాగునీరు, పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలి

తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి సీతక్క వివరించారు.


మహబూబాబాద్-మరిపెడ రోడ్డులోని పురుషోత్తమయగూడెం వద్ద ధ్వంసమైన జాతీయ రహదారి

ధ్వంసమైన మానుకోట-మరిపెడ రోడ్డు | పరిశీలించిన మంత్రి సీతక్క


పురుషోత్తమయగూడెం వద్ద ధ్వంసమైన జాతీయ రహదారిని పరిశీలిస్తున్న మంత్రి ధనసరి సీతక్క

మహబూబాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లాలో జలప్రళయంతో మూడు చోట్ల జాతీయ రహదారులు కోతకు గురయ్యాయి. నష్టం సుమారు రూ.85 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ప్రధానంగా మహబూబాబాద్-మరిపెడ మార్గంలోని పురుషోత్తమయగూడెం హైలెవల్ వంతెనకు మానుకోట వైపు జాతీయ రహదారి 365 ఒక కిలోమీటర్ అప్రోచ్ రోడ్డు కిలోమీటర్ మేర కొట్టుకుపోయింది. నష్టం రూ.10 కోట్ల మేరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోపక్క మహబూబాబాద్ నుంచి కురవి మీదుగా ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిలోని ముల్కలపల్లి హైలెవల్ వంతెన 8 పిల్లర్ల పైన స్లాబ్ కొట్టుకుపోయింది. నష్టం సుమారు రూ.70 కోట్ల వరకు ఉంటుందని అంచనా కడుతున్నారు. నెల్లికుదురు మండలంలోని మరో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన రోడ్డు నష్టం రూ.5 కోట్ల వరకు ఉంటుందని చెబుతున్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క స్వయంగా జిల్లాలో సోమవారం అధికారులతో కలిసి సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి పర్యటన సాగిందిలా..

మంత్రి సీతక్క మహబూబాబాద్ జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత జిల్లా కేంద్రంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఆమె మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో వరద బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కేసముద్రం మండలకేంద్రంలోని ఎన్టీఆర్‌నగర్, సంతోష్‌నగర్, బయ్యారం మండలంలోని పాకాల ఏరు, పందిపంపుల వాగు, సుద్దరేవువాగు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రాంచంద్రాపురంలో వర్షానికి కూలిన ఇంటి యజమానురాలికి ఆర్థిక సాయం అందించారు. తొలుత సొసైటీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారంపై వినతి పత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, కోరం కనకయ్య, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్, ఆర్డీవో ఆలివేలు, కాంగ్రెస్ నాయకులు సోమేష్, రాంమ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంరెడ్డి, యాదవరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది పనితీరు భేష్

▸ టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి
▸ విరిగిన విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్ల పరిశీలన


మహబూబాబాద్ మున్నేరు వాగు వద్ద విరిగిన విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తున్న టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 2: భారీ వర్షాలు సృష్టించిన విధ్వంస సమయంలోనూ రాత్రి, పగలు శ్రమించి విద్యుత్ సిబ్బంది పని చేయడం భేష్ అని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి, బయ్యారం, గుంద్రాతి మడుగు వద్ద మున్నేరు, పాకాల, ఆకేరు, పాలేరు వాగుల వద్ద వివిధ ప్రదేశాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఆకేరు, పాలేరు, పాకాలవాగు ప రిసర ప్రాంతాల్లో నీట మునిగిన ట్రాన్స్‌ఫార్మర్ల పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. అలాగే 33/11కేవీ విద్యుత్ స్తంభాల స్థానంలో శాశ్వత పరిష్కార టవర్ల ప్రతిపాదనను పంపాలన్నారు. దాదాపు 700స్తంభాలు, 106 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని తెలిపారు. సుమారు రూ.35లక్షల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. బయ్యారం, కొత్తపేట సెక్షన్ పరిధిలోని బ్రిడ్జి కింద మునిగిన స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఎంత వరద వచ్చినా నీట మునగకుండా ఉండేందుకు ట్రాన్స్‌ఫార్మర్లకు గద్దెలను నిర్మించాలన్నారు. గుంద్రాతి మడుగు ఫీడర్ పరిధిలో విరిగిన స్తంభాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. త్వరితగతిన పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. గూడూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలించి పునఃనిర్మాణానికి ప్రతిపాదనలను పంపాలన్నారు. మరిపెడ మండలం ఉల్లెపల్లి సబ్‌స్టేషన్‌ను చార్జ్ చేశామన్నారు. పట్టణ పరిధి, గ్రామాల్లో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట విద్యుత్ ఎస్ఈ నరేష్, డివిజనల్ ఇంజనీర్లు పి.విజయ్, సునిత, ఏడీఈలు కవిత, ప్రశాంత్, ఏఈలు సంగీత, నవ్య, సుమన్, భోజ్యా నాయక్ ఉన్నారు.

ఆకేరు వాగులో గల్లంతైన మోతీలాల్ మృతదేహం లభ్యం


మోతీలాల్ మృతదేహం

మరిపెడ రూరల్, సెప్టెంబరు 2: ఖమ్మం జిల్లా గేట్‌కారేపల్లి గంగారం తండాకు చెందిన తండ్రి, కూతురు నునావత్ మోతీలాల్(60), నూనావత్ అశ్విని కారులో హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వద్ద ఉన్న ఆకేరు వాగు ఉధృతిలో గల్లంతైన విషయం తెలిసిందే. వాగు ఉధృతి తగ్గాక బాల్ని ధర్మారం శివారు పామాయిల్ తోటలో నూనావత్ అశ్విని మృతదేహం లభించింది. ఇక మోతీలాల్ మృతదేహం ఆకేరు వాగులోని కిలోమీటరు పరిధిలో సోమవారం లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

విజయవాడ వరదల్లో మహాముత్తారం మండల వాసి గల్లంతు


లక్ష్మీరాజు (ఫైల్)

మహాముత్తారం, సెప్టెంబరు2: ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో సంభవించిన వరదల్లో భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఓ యువకుడు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉట్లపల్లికి చెందిన బీసుల లక్ష్మీరాజు(19) ఇదే గ్రామానికి చెందిన మరో ఐదుగురు యువకులతో కలిసి విజయవాడలోని ఓ ఫ్లెక్సీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. విజయవాడకు పది కిలో మీటర్ల దూరంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి ఆదివారం సహచరులతో వెళ్లాడు. వాగు దాటుతుండగా లక్ష్మీరాజుతోపాటు విజయవాడకు చెందిన మరో యువకుడు గల్లంతయ్యారు. లక్ష్మీరాజు గల్లంతైన విషయాన్ని అతడి యజమాని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యుల కు సోమవారం తెలియజేశాడు. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్‌బాబును గ్రామస్థులు కలిశారు. గాలింపు చర్యలు ముమ్మరం చేసేలా అక్కడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు.

వైఎస్ సేవలు మరువలేనివి

జనగామ రూరల్, సెప్టెంబరు 2: వైఎస్ రాజశేఖర్ రెడ్డి కారణజన్ముడు .. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగించాలని, ఆయన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంలో సోమవారం వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చెంచా రపు బుచ్చిరె డ్డి మాట్లాడారు. కౌన్సిలర్లు జక్కుల అనిత, వంగాల కళ్యాణి, గాదెపాక రామ్‌చందర్, నాయకులు లింగాల నర్సిరెడ్డి, జక్కుల వేణు మాధవ్, వంగాల మల్లారెడ్డి, శివరాజ్ యాదవ్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, మిద్దెపాక స్టాలిన్, కట్ట కృష్ణ, శ్రీలత, రేణుక, మున్నిబేగం పాల్గొన్నారు.

● చిలుపూర్ : దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని చిలుపూర్ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తౌటి సునీల్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరయ్యారు. నారగోని రవి, భూక్య రమేష్ నాయక్, తాళ్ళపల్లి సమ్మయ్య, ఇసురం రాజు, భరత్, హరికృష్ణ, తరుణ్, అనూఫ్ పాల్గొన్నారు.

●నర్మెట : దిగవంత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజ బోయిన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నర్మెట గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, మాజీ జడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి, నాయకులు చెవుల పరుశరాములు, వలబోజు శ్రీనివాస్, గొల్లపల్లి బాలచందర్, బండి అశోక్, కన్నెబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

● వైఎస్ వర్ధంతిని మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వైఎస్‌ఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ధన్మారెడ్డి, కాడబోయిన గణేష్, రెడ్డిరాజుల రమేష్, ఓడపెల్లి రవీందర్, భూక్యా సజ్జన్, గులాం రసూల్, పులిగిళ్ల వెంకన్న, యాకస్వామి, అనిల్, పారుపెల్లి శ్రీనివాస్, సాత్విక్ పాల్గొన్నారు.

●కొడకండ్ల : మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు డి.సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి ఘననివాళు లర్పించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమనర్సయ్య, ధర్మారపు భిక్షపతి, అబ్దుల్లా, రవీందర్, రాజు, యాకేష్, బత్తుల వెంకన్న, మనోహర్, పి.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

● పాలకుర్తి : వైస్ఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి మాట్లాడతూ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైస్ఆర్ హయాంలో బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, రుణమాపీ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, చిలువేరు కృష్ణమూర్తి, మొలుగూరి యాకయ్య, కారెపోతుల శ్రీనివాస్, రమేష్, ఎండి. సలీం, ఐలేష్ యాదవ్, సలేంద్ర సంపత్ ఉన్నారు.

● రఘునాథపల్లి : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని కంచనపల్లిలో గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, రంగోజు ఈశ్వరయ్య, లోనె రవి, కొలిపాక మల్లేష్, వల్లాల పురుషోత్తం, గొల్లూరి పృథ్వీ, వడ్డెపల్లి జానీ, చీమలపాటి రవిందర్, పేర్ని రవి పాల్గొన్నారు.

● బచ్చన్నపేట : వైఎస్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నల్లనాగుల వెంకటాచారి, నల్లగోని బాలకిషన్ గౌడ్, నిడిగొండ శ్రీనివాస్, అమ్రజుల భాగ్యలక్ష్మీ, వేముల వెంకట్‌గౌడ్, మాసపేట రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, మల్లారెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్ : వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కె.సతీష్ వైఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు జానీ, కె.వేణు, గట్టు సురేందర్, జె.శ్రీకాంత్, రఘు, ప్రశాంత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.


కొడకండ్లలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సురేష్‌నాయక్


జనగామలో వైఎస్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


పాలకుర్తిలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిల్పూర్‌లో వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

(5వ పేజీ తరువాయి)

ఆదేశించారు. ఆ తర్వాత గూడూరులో గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఐదేళ్ల క్రితం నిర్మించిన భవనం వర్షాంకు జాలు కారుతుందని పరిశీలించారు. కొత్త భవనమే ఇలా కారుతుండడం ఏమిటని ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలనంతా కలియ తిరిగి, విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఇష్టంతో చదవితే ప్రతిభా వంతులవుతారని అన్నారు.

డ్యూటీ డాక్టర్, ఐదుగురికి నోటీసులు


ఘన్‌పూర్ పీహెచ్‌సీలో వైద్యుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి విధులకు గైర్హాజరైన వైద్యులకు నోటీసులు ఇచ్చినా వారిలో మార్పు రావడం లేదు. అందుకు నిదర్శనం సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వా న్‌భాషా ఘన్‌పూర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన క్రమంలో సీహెచ్‌సీ డ్యూటీ డాక్టర్ విధుల్లో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి సం బంధిత విభాగానికి చెందిన ఆరుగురు వైద్యులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతకుముందు ఆర్డీవో ధరంసోత్ వెంకన్న ఘన్‌పూర్ పీహెచ్‌సీని మధ్యాహ్నం 3:30గంటలకు తనిఖీ చేశారు. ఆసమయంలో ఆస్పత్రిలో సీహెచ్‌సీ వైద్యులు ఎవరూ లేకపోవడాన్ని గమనించాడు. సంబంధిత విషయాన్ని ఆర్డీవో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పాలకుర్తి పర్యటనలో ఉన్న కలెక్టర్ వెంటనే అక్కడి నుంచి నేరుగా ఘన్‌పూర్ పీహెచ్‌సీకి చేరుకున్నారు. ఆస్పత్రిలోని వైద్యులకు సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. సీహెచ్‌సీకి సంబంధించిన డ్యూటీ డాక్టర్ విధుల్లో లేకపోవడాన్ని తెలుసుకున్న కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీహెచ్‌సీలో ఆరుగురు డాక్టర్లు ఉండగా ప్రతీ రోజు ఒక డ్యూటీ డాక్టర్ 24గంటల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆరుగురిలో ఏ ఒక్కరు విధుల్లో లేకపోవడంతో ఆరుగురి వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్డీవో ధరంసోత్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ జనార్దన్, డాక్టర్ ఎన్.సంధ్య, ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు.

ఆశ్రమంలో జనసేనాని జన్మదిన వేడుకలు


ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న గాదె పృథ్వీ తదితరులు

జఫర్‌గడ్, సెప్టెంబరు 1 : జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం జఫర్‌గడ్ మండలం రేగడితండా పరిధిలోని మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పృథ్వీ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని పిల్లలతో కలిసి జనసేనాని బర్త్‌డే కేక్ కట్ చేశారు. . అనంతరం పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మహ్మద్ రజాక్, మినుముల సంజయ్, భూక్య హుస్సేన్, కొలిపాక వంశీకృష్ణ, సయ్యద్ కాశీం, మునిగాల పవన్, గ్యార బన్నీ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ జన్మదినం సందర్భంగా పూజలు

పాలకుర్తి :ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో సోమవారం తెలంగాణ జనసేన రాష్ట్ర నాయకురాలు స్వాతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని గోశాలలోని గోవులకు అరటి పండ్లు, పశుగ్రాసం అందచేశారు. ఆమె వెంట నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

డిపో అభివృద్ధికి కృషి చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబర్ 2: ఆర్టీసీ ఉద్యోగులు డిపో అభివృద్ధి కొరకు కృషి చేయాలని జనగామ డిపో మేనేజర్ ఎస్. స్వాతి అన్నారు. ఆర్టీసీ ప్రగతి చక్రం ఆవార్డులో భాగంగా డ్రైవర్ విభాగంలో వరంగల్ రీజియన్ స్థాయిలో జనగామ డిపోకు చెందిన ఎం.కొమురయ్య ఎంపికైయ్యారు. సోమవారం డిపో మేనేజర్ కొంరయ్యను సన్మానించి ప్రశంసాపత్రంను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంరయ్య ఇందన పొదుపు చేసి 8వ స్థానంలో నిలిచారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేస్తూ డిపో అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భానుకిరణ్, మాధవరావు, విజిలెన్స్, సెక్యూరిటీ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట పోలీస్‌స్టేషన్ తనిఖీ

నర్మెట, సెప్టెంబరు 2 : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ పార్థసారథి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదు అయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులను, గ్రామస్తులను చైతన్య పరచాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నగేష్, కానిసేబుళ్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


లింగాలఘణపురం కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రాము

లింగాలఘణపురం, సెప్టెంబరు 2: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఈవో రాము సూచించారు. సోమవారం లింగాల ఘణపురం మండలం బండ్లగూడెం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని జీసీడీవో గౌసియాబేగంతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వంటగదులను పరిశీలించిన డీఈవో పారిశుద్ధ్య పనులను ప రిశీలించారు. దోమలు, ఈగల వ్యాప్తి నివారణ చర్యలను ఎప్పటిక ప్పుడు తీసుకో వాలని ఎస్‌వో అన్నపూర్ణకు సూచించారు. కూరగాయల నిల్వ, మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాలను పరిశీలించిన డీఈవో సంతృప్తి వ్యక్తం చేశారు.

పార్టీ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే నివాళి

జఫర్‌గడ్, సెప్టెంబరు 1 : గుండెపోటుతో అకాల మృతి చెందిన మండలంలోని తీగారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉద్దమూరి ప్రభాకర్ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రభాకర్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ప్రభాకర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సంపత్, రాజ్‌కుమార్, కె.కుమార్, ఎస్.శ్రీధర్, కలకోట మైసయ్య ఉన్నారు.

తెగిన బాలంతవాగు కాలువ


తెగిన కాల్వ ద్వారా పోతున్న వరద

జఫర్‌గడ్, సెప్టెంబరు 1 : మండలంలో కురిసిన భారీ వర్షాలకు జఫర్‌గడ్ పెద్ద చెరువులోకి నీటిని తీసుకువెళ్లే ప్రధాన బాలంతవాగు కట్టు కాలువ తెగిపోయింది. దీంతో వరదనీటి ఉధృతికి దిగువన ఉన్న రైతుల పంటలు దెబ్బతిన్నాయి. కొండ దిగువన గల ఈ బాలంతవాగు ద్వారా పెద్ద చెరువులోకి వర్షపు నీరు చేరుతుంది. అయితే ఈ ప్రధాన కాలువ ప్రతీ ఏటా మట్టి, పిచ్చి చెట్లు, ముళ్ల కంపతో పూడుకుపోతోంది. పట్టించుకునే వారు లేకపోవడంతో వర్షం పడినపుడల్లా కాలువ మరమ్మతు లేకపోవడంతో ఈ ప్రధాన కట్టుకాలువ తెగిపోతోంది. కట్టు కాలువను శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు చేసి పంటలను కాపాడాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించామని.. ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోవలేదని బాధిత రైతులు తెలిపారు. మరమ్మతులు చేయించినా మళ్లీ అదే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి బాలంతవాగు శాశ్వత మరమ్మతుకు తక్షణ చర్యలు చేపట్టి, తమ పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

రహదారి పనులు వేగవంతం చేయాలి


రఘునాథపల్లిలో జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువలో చెత్తను తొలగిస్తున్న పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్


కస్తూర్బా పాఠశాలలో బోజనం నాణ్యతను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

-అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

రఘునాథపల్లి, సెప్టెంబరు 2: ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రహదారి మరమ్మతు పనులను వేగవంతంగా చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులకు సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపైకి వర్షపు నీరు రావడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సోమవారం స్వయంగా పరిశీలించారు. అలాగే మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ విమల, పంచాయతీ కార్యదర్శి కవిత, హజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

●చిలుపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురై దెబ్బతిన్న రోడ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని పల్లగుట్ట గ్రామాన్ని సందర్శించిన ఆయన సయ్యద్ హుస్సేన్ పల్లికి వెళ్ళే మార్గంలో కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోతకు గురైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేంతవరకు రాకపోకలు నిలిపివేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వై కలువల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ బాపూనాయక్ తదితరులు ఉన్నారు. మండలంలోని వెంకటాద్రిపేట గ్రామ పరిధిలో ఉన్న ఊరచెరువు ప్రధాన మత్తడి నుంచి నీళ్ళు లీకేజీ అవుతున్న దృష్ట్యా దానికి మరమ్మతులు చేపట్టాలని మాజీ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతులతో కలిసి లీకేజీ అవుతున్న మత్తడిని పరిశీలించారు. కార్యక్రమంలో తోకల వెంకటరెడ్డి, గోపు సంపత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రఘుపతి, రమేష్‌రెడ్డి, భిక్షపతి, పవన్, పున్నం చందర్ పాల్గొన్నారు.

● నర్మెట : మండలంలోని మాన్‌సింగ్‌తండలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందించే బోజనాన్ని తిని పరిశీలించారు. వంటలోకి వినియోగించే సరుకులు వంటనూనే, పప్పులు, కూరగాయలను పరిశీలించారు. గడువు దాటిన వస్తువులను వినియోగించవద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, కస్తూర్బా ఎస్‌వో బి. రజిత తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వారం రోజులు డ్రై డే

జనగామ రూరల్, సెప్టెంబరు 2: నేటి నుంచి వారం రోజుల పాటు ప్రతి ఒక గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. మండలంలోని గానుగుపహాడ్ శివారులోని వరద ఉధృతికి తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో సోమ వారం జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో అన్ని మండలాలు, గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు పక్కాగా అమలు చేయాలన్నారు. డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్, విష జర్వాల బారిన పడకుండా మురుగు కాల్వలు శుభ్రం చేయాలని ఆదేశించారు. కాలనీలో వర్షపు నీటి నిల్వలను మురుగు కాల్వలకు మళ్లించాలన్నారు. నేటి నుంచి వారం రోజుల పాటు మండలాలలో పాటు ప్రతీ ఒక గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

ప్రతిభాశాలికి సన్మానం

బచ్చన్నపేట, సెప్టెంబరు 2:చేనేత వస్త్రాలపై డిజైనింగ్ వేయడంలో మంచి ప్రతిభ చూపుతున్న మండల కేంద్రానికి చెందిన పాము రమేష్‌ను పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. రమేష్ ప్రతిభను గుర్తించి గతంలో గవర్నర్ చేతుల మీదుగా కొండ లక్ష్మణ్ బాపూజీ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల గవర్నర్ జనగామ పర్యటనలో ప్రత్యేక ఆహ్వానం అందడంతో పాల్గొన్నారు. కాగా పుట్టిన ఊరుకు వన్నె తెచ్చేలా ప్రతిభ కనబరుస్తున్న రమేష్‌ను పద్మశాలీ కులస్తులు, మార్కండేయ సేవా సమితి సభ్యులు శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, పెండెం నగేష్, బేతి కృష్ణమూర్తి, శ్రీహరి, లక్ష్మణ్, సిద్దిలింగం, నర్సింహులు, వెంకటేశ్వర్లు, పాండు, చంద్ర య్య, ఘనపురం ఆనంద్, వెంకటేశ్వర్లు, సుధాకర్, బుచ్చిరాజు, కిషన్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

దేవరుప్పుల, సెప్టెంబరు 2: మండలంలోని ధరావత్‌తండాకు చెందిన ధరావత్ నిమ్మ తన ఇంట్లో నిల్వ ఉంచిన 10క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని దేవరుప్పుల పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. నిమ్మపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో రేషన్ బియ్యం లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసినా, డంప్‌లు చేసి తరలించినా కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, సెప్టెంబరు 2: బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లి తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ ఎం.రాణి అన్నారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ ముదిరాజ్ వాడ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు కనీసం 3 సార్లు పీహెచ్‌సీలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆశా సరస్వతి, ఎస్.కృష్ణ, పూల, కె.రాజేశ్వరి, రమ్య, రాధిక, సౌజన్య పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

నర్మెట, సెప్టెంబరు 2 : మండలంలోని మచ్చుపమడ్ గ్రామంలో శివాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం అమవాస్య కావడంతో పూజరి ప్రయాగ నాగభూషణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, అన్నపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుడికి పూజలు చేశారు. తమ కొరికలు నేరవేరాలని మొక్కులు మొక్కుకున్నారు. శివుని పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గొల్లపల్లి బాలచందర్‌గౌడ్, బుర్ర రాజుగౌడ్, నూనావత్ రాజ్‌కుమార్, ధరావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు

జనగామ రూరల్, సెప్టెంబరు 2: విద్యుత్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని జనగామ విద్యుత్ శాఖ ఎస్‌ఈ వేణుమాధవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జనగామ పరిధిలో సుమారుగా రూ. 2లక్షల నష్టం జరిగిందన్నారు. పిడుగులు పడి దెబ్బతిన్న చోట మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ సూచన లను పాటిస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. విద్యుత్ అంతరాయం, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే 7901628363, టోల్ ఫ్రీ నంబర్లు 1912, 18004250028 లకు ఫిర్యాదు చేయొచ్చవన్నారు.

దివ్యాంగుల సహాయ ఉపకరణాలకు లబ్ధిదారుల ఎంపిక

జనగామ రూరల్, సెప్టెంబరు 2 : దివ్యాంగుల సహాయ ఉపకారణలకు లబ్దిదారుల ఎంపిక, నమోదు శిబిరం నిర్వహిస్తునట్లు మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జయంతి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, సాధారణ వీల్ చైర్, సంక కర్రలు, చేతి కర్రలు, హియరింగ్ ఎడ్స్, స్మార్ట్ కెన్ డివైసెస్, 4జీ స్మార్ట్ ఫోన్ల కొరకు ఎంపికలు చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 4న పాలకుర్తి రైతు వేదికలో దేవరుప్పుల, కొడకండ్ల, 5న స్టేషన్ ఘన్‌పూర్ రైతు వేదికలో రఘనాథపల్లి, జఫర్‌ఘడ్, చిల్పూర్, 6న కలెక్టరేట్ కార్యాలయంలో జనగామ మున్సిపాలిటీ, లింగాల ఘణపురం, తరిగొప్పుల, నర్మెట్ట, బచ్చన్నపేట మండలాల దివ్యాంగుల లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ శిబిరానికి దివ్యాంగులు మూడు పాస్‌ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, ఆధార్ కార్డులను తీసుకోని రావాలని తెలిపారు.

ఫంక్షన్‌హాల్ యజమానులకు నోటీసులు


ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు ఇస్తున్న ఎస్సై సృజన్‌కుమార్

దేవరుప్పుల, సెప్టెంబరు 2: ఫంక్షన్‌హాల్స్‌లో డీజేలు, క్రాకర్స్‌కు ఇకనుంచి ఎలాంటి అనుమతులు లేవని దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ అన్నారు. సోమవారం దేవరుప్పులలోని తిరుమల గార్డెన్ యజమాని నీలారపు వెంకన్నకు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షన్‌హాల్ యజమానులు పై విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అదే విధంగా రాత్రి 10గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉంటుందన్నారు. ఇట్టి సూచనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామ దేవతలకు బోనాలు

బచ్చన్నపేట, సెప్టెంబరు 2: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బోనాలు చేసి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుచప్పుళ్లతో, శివసత్తుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా బోనాలను తరలించి అమ్మవార్లకు నేవైద్యాలు పెట్టి, తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలంటూ వేడుకున్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబరు 2 బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం అన్నారు. మండలంలోని గానుగుపహాడ్ గ్రామ పరిధీలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బైరగోని యాదగిరిగౌడ్, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బొల్లం శారద, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద పూజలు

రఘునాథపల్లి, సెప్టెంబరు 2: మం డలంలోని ఇబ్రహీ ంపూర్ చెరువు మత్తడి పోస్తుం డడంతో సోమవా రం కట్టమైసమ్మకు గ్రామస్థులు ఆనందంతో కుంకుమ, పసుపు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాసర్ల లక్ష్మయ్య, పోకల శ్రీనివాస్, పుల్ల రవి, చింత నరేష్, దానయ్య, యాదగిరి, కిరణ్, సంపత్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.